

# స్నేహం

అవయముఖాని మస్తానరావు

స్నేహితులందరిలోకి గోపీని నేనింతగా ఇదిగా అభిమానించేవాడినో తలచుకుంటే నాకే ఆశ్చర్యం వేస్తుంది. అందుకు సరైన కారణం కూడా నేను చెప్పలేక పోవచ్చు.

అందరూ అనుకునేట్లు మా యిద్దరిదీ ఒకే గ్రామం దుకా. చిన్నప్పటినుంచి ఒకే చోట కలిసి చదువుతూ, ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకోలేదు. అసలు మా యిద్దరివీ విభిన్న దృక్పథాలు. మా జీవితాలు రెండూ ఉత్తర దక్షిణధృవాలు. అవి ఏనాడూ కలుసుకోలేవు—

మా ఇద్దరి పరిచయకాలం చాల స్వల్పం. పి. యు. సి. చదివేటప్పుడు మేమిద్దరం ఒకేగదిలో ఉండేవాళ్ళం. ఆ వసతిగృహాల సహవాసమే మమ్మల్ని స్నేహితులుగా చేసింది.

గోపీ ధనవంతుల బిడ్డ. కాని చాలమంది శ్రీమంతులకుండే లక్షణాలేవీ అతనికి లేవనే చెప్పుకోవాలి. అతను చాల నిరాడంబరుడు. అవసరం అయితే తప్ప ఎవరితోనూ అంతగా మాటాడేవాడు కాదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ మౌనంగా కూర్చునే వాడు. అతని ప్రవర్తన చూచినవాళ్ళు చాల మంది అతన్ని 'గర్విష్ఠి' అనుకునేవాళ్ళు. అది వాళ్ళతప్పు కాకపోయినా, పొరపాటని మాత్రం నేను గట్టిగా చెప్పగలను—

నిజం చెప్పాలంటే మొదట నేనూ అలాగే అనుకున్నాను. ఒకేగదిలో ఉంటున్న నాతో అంతగా మాట్లాడేవాడు కాదు. క్రొత్తగా చేరినప్పుడు ఓ రెండు నెలల వరకు మాయిద్దరి మధ్యా మాటలే లేవని చెప్పాలి. అతనెప్పుడూ నన్ను పలుకరించే వాడు కాదు. నేనెప్పుడైనా పలుకరించినా ముభావంగా రెండు ముక్కలు మాట్లాడే వాడు. అందుకే నే నెక్కువగా పలుకరించే వాణ్ణికాదు. అలాగే రోజులు దొర్లి పోతున్నాయి—

ఒకరోజు నేను వ్రాసిన గేయం ఒకటి నా స్నేహితునికి చూపిస్తున్నాను. ఇంతలో ప్రక్కన కూర్చునిఉన్న గోపీ నావద్దకు వచ్చి 'ఏదీ ఇలా ఇవ్వండి. చూచిస్తాను.' అన్నాడు. మౌనంగా ఆకాగితం అతనిచేతి కిచ్చాను. దాన్ని పూర్తిగా చదివి 'బహ్మాండంగా ఉంది. మీరు చాలా బాగ వ్రాస్తారల్లే ఉంది.' అన్నాడు. అతనిలో అంత కదలిక అంతకు ముందెన్నడూ నేను చూళ్ళేదు. అతని ముఖంలో సంతోషం చూచి నేను నిజంగానే ఆశ్చర్యపోతూ 'థాంక్స్' అన్నాను. ఆ తర్వాత ఆమాట ఈమాట మాట్లాడుతూనే ఉన్నాం. మాటలమధ్యలో అతను ఆధునిక సాహిత్యాన్ని గూర్చి ఓ సంక్షిప్త ఉపన్యాసం ఇచ్చినంత పని చేశాడు. అతని సాహిత్య విషయ పరిజ్ఞానానికి నేను విస్తుపోయాను.

అది మొదలు అతను మౌన

నేనే పలకరించేవాణ్ణి. అతన్ని హోటల్కి పిలిపి తినిపిస్తూ కూర్చునేవాణ్ణి. నేనేదైనా చెబితే అతనూ శ్రద్ధగా వినేవాడు. మా సంభాషణ నియమిత పరిధిలో కాక చిన్న విషయాలపై సాగేది. అలా రోజులు గడిచేకొద్దీ మా ఇద్దరిమధ్య చనువు ఎక్కువైంది. ఎవ్వరితోనూ మాట్లాడని గోపీ నాతో స్నేహం చెయ్యటంచూచి ఆశ్చర్య

# స్నేహం

పోయినవాళ్ళు లేకపోలేదు — మా ఇద్దరి మధ్య ఇంత చనువు ఏర్పడినప్పటికి మే మెప్పుడూ పరస్పరం 'ఒరేయ్' అని పిల్చుకోలేదు. అలా పిల్చుకున్నందువల్ల స్నేహం విలువ పెరుగుతుందని కూడ మే మెప్పుడూ ఊహించలేదు —

ఒకరోజు సాయంకాలం డాబామీద కూర్చొని మేమిద్దరం పిచ్చాపాటి మాట్లాడుతున్నాము — మాటల మధ్యలో ఉన్నట్టుండి గోపీ నావైపు చూస్తూ అడిగాడు 'రావ్! నన్ను గురించి మనవాళ్ళంతా ఏమనుకుంటారు ?'

అనుకోని ప్రశ్నకు అదిరిపడి అతనివైపు చూశాను. అతను కూడా ఆత్రుతగా సమాధానం కోసం నావైపే చూస్తున్నాడు.

'గర్విష్ఠి' అనుకుంటారేమో' ఆలోచితంగానే అనేశాను. కాని తర్వాత నా సమాధానం విని అతనేమన్నా కించపడతాడేమోనని బాధపడ్డాను.

గోపీ నా సమాధానంతో ఒక్క క్షణం మౌనం వహించి 'అయితే నన్ను గురించి నువ్వేమనుకుంటున్నావ్ ?' నా కళ్ళల్లోకి సూటిగా చూస్తూ ప్రశ్నించాడు.

ఒకక్షణం నాకేం చెప్పాలో తోచలేదు.

'ఫర్వాలేదు. నేను బాధపడతానని అనుకోకుండా చెప్పెయ్' మళ్ళీ అతనే అన్నాడు—

ఈసారి నాకు చెప్పక తప్పలేదు. 'మొదట నేనూ అలాగే అనుకున్నాను. కాని ఈ రెండు నెల్లనుంచి నిన్ను స్టడీ చేసింతర్వాత అలా అనుకోవటంలేదు.' అంటూ అతనివైపు చూశాను. అతని కళ్ళల్లో ఏదో కాంతిరేఖ మెరిసినట్లనిపించింది—

'నాకు తెలుసు. నువ్వు మాత్రం అర్థం చేసుకోగలవన్న నమ్మకం నాకుంది. ఇదిగో చూడు. నిజం చెప్పాలంటే నా మనస్తత్వం నాకే తెలీదు. అసలు...' మధ్యలో ఆపేసి నావైపు చూడసాగాడు—

'ఊఁ! కానియ్!' అన్నాను చిన్నగా నవ్వుతూ.

'అదికాదు రావ్! చిన్నప్పటినుంచీ నేనెవరితోనూ కలిసిమెలిసి తిరిగేవాణ్ణి కాదు—ఇద్దరు ముగ్గురికన్నా మించి స్నేహితులు కూడా నాకెవ్వరూ లేరు. ఎవ్వరితోనైనా మాట్లాడాలంటే నాకు భయం వేస్తుంది. తెలిసీతెలీక ఏదైనా మాట్లాడి ఎదుటివాళ్ళని కించపరుస్తానేమోనని నా భయం—అందువల్లనే సామాన్యంగా ఎవ్వరితోనూ మాట్లాడను. నాక్కూడా పిలగే నలుగురితో మాట్లాడుతూ హాయిగా తిరగాలనిపిస్తుంది. కాని, ఏం లాభం ? ఆచరణలో పెట్టటం నాచేత కావటంలేదు

## చిట్కా స్వీట్స్

70 సంవత్సరాల క్రిందట అచ్చుపడిన ఒక వంటల పుస్తకం దొరికింది—ఒక పాత పుస్తకాల షాపులో. అది మద్రాసు తెలుగులో రాసినది. అతిక్లుప్తంగా అతి క్లిష్టమైన వంటలు కూడా నాలుగు లైన్లలో ముగించారు.! చదువుతూంటే నవ్వు పుట్టించినా ఈ వంటలన్నీ యింత క్లుప్తంగా చేసినా బాగానే కుదిరాయి. కుతూహలం వున్న పాఠకులు ప్రయత్నిస్తారని స్వీట్స్ రాస్తున్నాను.

### బర్మా సుగివు

అరాకు గోధుమ మాకలో పచ్చిమిరప కాయులు, అల్లం కొబ్బరి కోరు కలిపి చిన్న చిన్న వుండలు చేసుకొని కొంచెం గోధుమ పిండి సోవి కలిపి ఈ ఉండలు సోవిలో ముంచి డాల్డాలోగాని నూనెలోగాని వేయించాలి. కారంగా కమ్మగా ఉంటాయి.

### గుజరాతీ పూరీ

ఒక అరాకు గోధుమపిండి. అరాకు చక్కెర తగినన్ని పాలు, కొంచెం నెయ్యి వేసి బాగా ముద్ద మెదాయించి పూరీలు చేసి వేయించాలి.

### జంబు నేరేళ్లు

బాదం పప్పులు సెనగపిండి సోవిలో ముంచి వేయించి తీసి చక్కెర పాకంపట్టి దాన్లో వేయాలి. తెల్లగా గుల్లగా వేగి తినడానికి తియ్యగా వుంటాయి.

### మాగడ సుగివులు

మాగడ కొంచెం మైదా కలిపి ముద్దచేసి ఒకేసైజు కలకండ ముక్కలు ఏరి ఒక్కొక్క ముద్దలో కలకండముక్క పెట్టి గోధుమ పిండి సోవి కల్పి దాన్లో యీ ముద్దలు ముంచి నూనెలో గాని నెయ్యిలో గాని వేయించాలి.

### గులాబి లబ్బి

ఒక పొట్లకాయ తెచ్చి బిళ్లలుగా తరిగి, పది పలాల చక్కెర పాకం పట్టి యీ పొట్ల కాయ బిళ్లలు వేసి కలియపెట్టి విరిగిపోకుండా జాగ్రత్తగా గరిటతో తీసి విశాలమైన పళ్లెంలో పోసుకోవాలి. ఇవి చాలా రుచిగా ఉంటాయి.

### జాంగిరి

తవ్వెడు ఉద్దిపప్పు ఒక పిడికెడు బియ్యం రుబ్బుకొని పదంగుళాల దళసరి బట్టకి మధ్య చిన్న కాజా కుట్టి దానిలో యీ పిండిపెట్టి జిలేబీలు కాగే నూనెలోకి పిండుకోవాలి. పంచదార పల్చని పాకం పట్టి యీ దోర వేగిన జిలేబీలు ఆ పాకంలో వేసుకోవాలి.

### గులాబ్ జాం


పడి పాలు కాచి అరఠాకు గోధుమపిండి పోసి ఉండకట్టకుండా కలియబెట్టి రెండంగుళాల పొడుగు అరంగుళం మందంలో కాయలుగా చేసి నేతిలో వేయించి దోరగా వేగాక తీసి చక్కరలో పొర్లించి పెట్టుకోవాలి. పంచదార పాకం కావాలనుకుంటే లేత పాకం పట్టి దాన్లో వేసుకోవచ్చు.


### ఢిల్లీ మంగళ పోలీలు

సెనగపప్పు రుబ్బుకొని చక్కెరవేసి సన్న సెగమీద హల్వాలా కలియపెట్టి సార పప్పు, జీడిపప్పు ఏలకపొడి దోసగింజలు వేసి బాగా మెదాయించి చిన్నసైజు పూరీల్లా ఒత్తుకొని వేయిలోగాని నూనెలో గాని వేయించాలి. —సేకరణ : కె. రా.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం,
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు
విన్నీ మాస్టర్
3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ (గ్యారంటీతో) నెలకు రు. 10 వంతున చెల్లించి పొందండి. ఇండియాలో అన్ని గ్రామములకు, పట్టణములకు పంపగలము. అసలు ధర రు. 165/—
VISHAL AGENCIES
P. B. 2100, (APW) Delhi-7.

లిచెన్‌సా
వాడండి
DZ 1613 ATG


# స్నేహం

బహుశా అందువల్ల నేనేమో బంధువులూ, స్నేహితులూ అందరూ నన్నలాఅనుకోవటం. రావ్! నువ్వెప్పుడూ అలా అనుకోవద్దు. నేనేదైనా తెలిక మాట్లాడినా నువ్వేం బాధపడకు. ఏం? సరేనా?'

అతనిమాటలు వింటూ నేనెక్కడో ఆలోచిస్తున్నాను. మౌనంగా ఉంటూ గర్విష్ఠిగా కన్పించే గోపీలో యిన్ని ఆలోచనాతరంగా లున్నాయా? అతని హృదయం మరీ ఇంత మెత్తనిదా? ఆలోచిస్తున్న వాడినల్లా అతని ప్రశ్నకు ఉలిక్కిపడి 'అలాగే! భలేవాడివే! నేనేమనుకుంటాను.' అనేశాను పెద్దగా నవ్వుతూ.

చీకటి పడటంతో ఇద్దరం లేచి రూంలోకెళ్ళాము—

ఆతర్వాత రెండు రోజులకు గోపీపేరుతో ఒక మనియార్డరు వచ్చింది. అది వాళ్ళ ఇంటినుండి వచ్చింది కాదు. అందుకే గోపీనడిగాను— 'మనియార్డరు ఎక్కడినుండి వచ్చింది?' అని—

నా ప్రశ్న విని గోపీ నవ్వేశాడు. ఫక్కున వేదాంతిలా నవ్వేడు.

'ఎక్కడినుంచో రావటం ఏమిటి? నేను చేసిన మనియార్డరు నాకే తిరిగొచ్చింది. నేను వెధవను రావ్! నాకసలు బుద్ధే లేదు.'

'అదేమిటి?' ఆత్రుతగా అడిగాను—

'అవును. చంద్రం అనే అబ్బాయి నాతోకూడా హైస్కూల్లో చదివాడు. చాల పేదవాడు. పాపం చాల కష్టపడి యస్. యస్. యల్. సి. చదివాడు. పి. యు. సి. లో చేరానని బాగుగా చదువుతున్నానని వారంరోజుల క్రితం నాకు లెటర్ రాశాడు. పాపం పేదవాడుకదా ఏం బాధపడుతున్నాడోనని నేను యాభై రూపాయలు మనియార్డరు చేశాను. ప్చ్! త్రిప్పిపంపేశాడు. రావ్! స్నేహితులకు సహాయం చెయ్యటానికి కూడా నేను తగనా! అంత నీచుడ్నా నేను?' అతనికళ్ళల్లో నీటిపొర కన్పిస్తోంది— కంఠం గద్గదికమైంది.

అతని మాటలు వింటూ అతన్ని చూసేసరికి నేను కలవరపోయాను. ఏమిటిది? ఎందుకిలా ఫీలవుతాడు? తనసహాయం ఎవరో తిరస్కరిస్తే అంతగా తనెందుకు బాధపడాలి? అందరిలోకీ తన నెందుకలా తేలిగ్గా ఊహించుకుంటాడు? ఇంతటి సున్నిత హృదయుడు ఈ పాడులోకంలో ఎలా మెలగగలడు? బహుశా ఈ 'ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్'తోనే అతనిలా బాధపడుతున్నాడేమో! ఆలోచిస్తూనే అతనివైపు చూశాను. అతను మౌనంగా ఆకశం వైపు చూస్తున్నాడు—

'బాధపడకు గోపీ! ఈకాలం మరి అంత సున్నితంగా ఆలోచిస్తూ కూర్చుంటే బ్రతకలేవు. కొంచెం కఠినంగా ఉండటం కూడా అలవర్చుకోవాలి. వెళ్దాం పద!

'ఏమిటో రావ్! మనస్సు ఎంత గట్టి చేసుకుందామన్నా నావల్లకావటం లేదు. ప్రతి చిన్నవిషయాన్ని మైక్రోస్కోప్‌లో చూస్తూ బాధపడటం నా కలవాటైపోయింది. ఎంత ప్రయత్నించినా మార్చుకోలేక పోతున్నాను.' అతను మెల్లగా లేచాడు. నేనూ అతనివెనకే నడిచాను.

రోజులు దొర్లిపోతున్నాయి. గోపి ఎక్కడికి వెళ్ళాలన్నా నన్ను పిలిచేవాడు, రానంటే బాధపడతాడు. అందుకే అతనెక్కడికి పిల్చినా కాదనకుండా వెళ్ళేవాడ్ని. మా స్నేహంచూచి అసూయ పడవాళ్ళు కూడా లేకపోలేదు.

ఒకరోజు గోపీ కాలేజికి రాలేదు. నేను కాలేజినుండి వచ్చేసరికి మామూలుగానే ఏదో ఆలోచిస్తూ కూర్చుని ఉన్నాడు.

'ఏమిటోయ్! దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?' అతని ప్రక్కగా వెళ్ళి కూర్చుంటూ అడిగాను.

అతను నావైపు ఓసారి చూచి మరలా మౌనంగా తల వొంచుకున్నాడు. కొంచెం సేపాగి 'నువ్వు నాకో సలహా చెప్పాలి రావ్!' అన్నాడు నావైపు చూస్తూ.

'ఒక్క సలహా ఏమిటి—వంద చెప్తాను. ఏం కావాలి?' అడిగాను కొంచెం దగ్గరగా జరుగుతూ.

'ఆఁ! ఏం లేదు నేనొక అమ్మాయిని ప్రేమిస్తున్నాను. అందుకే...' మధ్యలోనే ఆగి నావైపు చూశాడు.

ఆమాటలతో నేనూ విస్తుపోయాను. 'నువ్వు ప్రేమిస్తున్నావా? అయితే యింకేం శుభస్య శీఘ్రం—త్వరగా కానీయ్! వెంటనే ముహూర్తం చూచి మాకో సీట్ పడేయ్!' అన్నాను అతని భుజం తడుతూ.

'అది కాదు రావ్, ఆ అమ్మాయిని పెళ్ళి

చేసుకోవటం మా అమ్మకూ నాన్నకూ ఇష్టంలేదు—అందుకే...'

'అదేమిటి బ్రదర్? నువ్వింకా బి.సి.లో ఉన్నావ్. ఇది 20 వ శతాబ్దం. పెళ్లి చేసుకునేది నువ్వుకాని, మీనాన్న కాదుగా...'

'రావ్!' మధ్యలోనే అతని కంఠం ఖంగు మంది. మరలా తమాయించుకుని 'నాకది చాతకాదు రావ్!' అన్నాడు.

'అంటే మీ నాన్నమాట కాదనటానికి నీకు భయమా?'

'లేదు. కాని, వాళ్ళమనస్సు బాధ పెట్ట టం నాకిష్టం లేదు. నాసుఖంకోసం వాళ్ళను వేదనకు గురి చెయ్యలేను —' అన్నాడు నొసలు చిట్లించి, తల అడ్డం తిప్పుతూ.

'అయితే నువ్వు ప్రేమించటమెందుకూ? ఏ గొడవా లేకుండా వాళ్ళకు వచ్చిన అమ్మాయి మెళ్లో తాళికట్టి, లక్షణంగా కాపురం చెయ్!·సరేనా?'

'అదికాదు రావ్! పోనీ, నువ్వే నా పరి స్థితిలో ఉంటే ఏం చేసేవాడివో చెప్పు?'

'ఏం లాభం నలాగ నువ్వెప్పటికీ చెయ్యలేవు. నేనైతే ఏం చేస్తానో చెప్పనా? మా నాన్నతో ఈ విషయం చెప్పేస్తాను. కాదన్నాడా, రిజిస్ట్రార్ ఆఫీసుకెళ్ళి వెంటనే పెళ్ళి చేసుకుంటాను. హాయిగా హనీ మూన్‌వెళ్ళి, తిరిగివచ్చిన తర్వాత ఆశీర్వ దించమని నాన్న వద్దకు వెళ్తాను తెల్సిందా?'

'అయితే నావల్లకాదు. నేనలా నెప్పటికీ చెయ్యలేను. అది నా చాతకాని పని.' వినిపించీ వినిపించకుండా మనస్సులోనే గొణుక్కుంటూ లేచాడు.

పరీక్షలు దగ్గరయ్యేకొద్దీ చదువులో మునిగిపొయ్యాము. సుమారుగా వ్రాశామన్న తృప్తితోనే పరీక్షలు గడిచిపోయాయి. శలవు లకు ఇంటికి వెళ్ళటానికి రెడీ అవుతు న్నాము.

గోపీ నావద్దకువచ్చి 'రావ్! ఈరెండు నెలలూ నువ్వు లేకుండా ఎలా గడపను? నాకేం తోచటం లేదు. పోనీ శలవుల్లో ఇక్కడే ఉండిపోదామా?' అన్నాడు.

అతని అమాయకత్వానికి నాకు నిజంగా జాలేసింది.

'అయితే నేను లేకుండా యస్. యస్. యల్. సి. వరకు ఎలా చదివావు? నేను నీతోనే జీవితాంతం ఉంటాననుకున్నావా?'


కే. టి. కృష్ణమూర్తి ఆచార్యిగారి



"మేల్ మాయిల్ మందు"

వల్లరంగు, యెఱ్ఱరంగు, పొడలు, దద్దులు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందువ ఏర్పడు వినుగు పుట్టించు రణములు మొదలగు

*దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి*

వివరములకు

సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచార్యి & సన్సు

5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.



# ఒళ్లు నొప్పా? అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



"అనాసిన్ ఒళ్లునొప్పులు చప్పున తగ్గిస్తుంది. నేను ఎప్పుడూ దానిని దగ్గర ఉంచు కుంటాను," అంటారు శ్రీ వి. నాథ్, ఒక బొంబాయి సంస్థకు రీజియనల్ మేనేజరు.

**బలీయమైనది** ఎందువలనంటే ప్రపంచమంతటా ఎక్కువమంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలననే అనాసిన్ బాధనుంచి సత్వర నివారణ కలిగిస్తుంది.

**సురక్షితమైనది** ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది మీరు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రతించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

**అనాసిన్**

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి




Regd User of TM: Geoffrey Manners & Co., Ltd.

నవ్వుతూనే అన్నాను.

ఆమాటతో గోపీ చిన్నబుచ్చుకున్నట్లుంది. నావైపు అదోలా చూస్తూ అన్నాడు 'నువ్వుకూడా నన్ను హేళన చేస్తావా? పోనీలే!' విసురుగా అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

ఆరోజు మే మిద్దరం విడిపోయేప్పుడు గోపీ నిజంగానే ఏడ్చాడు. కన్నీళ్ళు చంపల మీదుగా జారిపోతున్నాయి. అతన్ని చూచే సరికి నేనూ అదోరకంగా ఫీలయ్యాను. అతను స్వగ్రామం వెళ్ళిపోయాడు—

ఊరికి వెళ్ళిన వెంటనే గోపీ ఉత్తరం వ్రాశాడు. అలా రెండురోజులకొక ఉత్తరం చొప్పున వ్రాస్తుండేవాడు. నేను జ్ఞాపకం వచ్చినప్పుడల్లా అతనికి దుఃఖం వస్తుందని వ్రాశేవాడు. నిన్నెప్పుడు నన్ను కలుసు కుందామా అని ఉందట. అసలు ఏవరికైనా ఉత్తరాలు వ్రాయాలంటే అతని కెక్కడలేని నరదా. ఆ శెలవుల్లో చాలా ఉత్తరాలు వ్రాశాడు. ప్రతి ఉత్తరంలోనూ ఎంతో ఆప్యాయత చూపేవాడు. నేనూ వాయిదాలు వేసుకుంటూనే గడిపి ఆఖరకు నా క్షేమ సమాచారాలు తెలుపుతూ ఓ ఉత్తరం వ్రాశాను.

మేమిద్దరం ఆర్డినరీగా పాసయ్యాము. నేను మాత్రం ఆర్థికంగా చదివే శక్తిలేక అంతటితో చదువుకు స్వస్తిచెప్పి, ఉద్యోగాన్వేషణకు ఉద్యుక్తుడ నయ్యాను.

# స్నేహం

గోపీకి డొనేషన్ కడితే మెడిసిన్‌లో సీటొస్తుందట. ఆ విషయం చెప్పి వెళ్దామని ఒకరోజు వచ్చాడు. 'కంగ్రాచ్యులేషన్స్' చెప్పి నా సంతోషాన్ని వ్యక్తం చేశాను. నేను చదువు మానేసినందుకు గోపీ చాల బాధపడ్డాడు. మరుదినం కాలేజీలో చేరవలె నని చెప్పి ఆరోజే బయల్దేరాడు. ఆ సాయకంగా నావైపు చూస్తూ 'నన్ను మర్చి పోవుకదూ?' అన్నాడు.

'శ్రీమంతుల బిడ్డవు. అందులోనూ పెద్దడాక్టరు కాబోయేవాడివి. నీవు నన్ను మర్చిపోతావేమోగాని, నేను మర్చిపోగలనా?' అన్నాను నవ్వుతూనే.

ఆమాటతో అతను గంభీరంగా తయారయ్యాడు. 'రావ్! నువ్వు నన్నర్థం చేసుకున్న దింతేనా? పర్వాలేదులే! నువ్వు మర్చిపోయినా, నిన్ను మర్చిపోనుగా!' అన్నాడు. అప్పుడే అతను వెళ్ళిపోయాడు.

నేనూ బ్రతుకుతెరువు కోసం గుమాస్తాగిరిలో తలదూర్చాను. అప్పుడప్పుడూ గోపీ వద్దనుంచి ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. నాకు తీరికైనప్పుడల్లా గోపిని గూర్చిన ఆలోచనలతో మనస్సు నిండిపోయేది.

గోపీ మెడిసిన్‌లో చేరి రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. సుమారు సంవత్సరంనుండి అతనివద్దనుండి ఉత్తరం రాదు. ఒకరోజు గోపీ క్షేమ సమాచారాలు తెలుసుకుందామని నేనే ఉత్తరం వ్రాశాను. కాని, ఎన్నిరోజులు ఎదురు చూచినా అతనివద్దనుండి రిప్లై రాలేదు. ఒకవేళ చదువులో మునిగిపోయి. తీరికలేక వ్రాయలేదేమోనని నన్ను నేను సరిపెట్టుకున్నాను,


*　　*　　*

కాలగర్భంలో కొన్ని సంవత్సరాలు కరిగి పోయాయి.

ఆ రోజు సాయంకాలం ఆరుగంటలైంది. ఆఫీసునుండి హడావుడిగా ఇంటివైపు నడుస్తున్నాను. కొంతదూరంలో పార్కులోంచి బయటికి వస్తున్న వ్యక్తివైపు చూచి ఆగాను. అతను మూర్తీభవించినట్లు గోపీ లాగానే ఉన్నాడు. బాగా పరీక్షించి చూశాను. సందేహంలేదు— అతనే! నా స్నేహితుడు గోపీయే.! అతని పక్కనే ఎవరో అందమైన అమ్మాయి ఉంది. వాళ్ళిద్దరూ నవ్వుతూ మాట్లాడుకుంటూ నడుస్తున్నారు. ఒకవేళ గోపీకి పెళ్ళైందేమో! ఆమె అతని భార్య కాబోలు. పెళ్ళి అయివుంటే తనకు తెలియపరచకుండా ఉంటాడా? ఏమో? ఇప్పుడు తన నిక్కడ చూచి గోపీ ఎంతో సంతోషపడతాడు. 'ఎన్నాళ్ళకు చూచాను రావ్!' అంటూ కౌగిలించుకుంటాడు కాబోలు. ప్రక్కనున్నామెకు తనను పరిచయంచేసి, తనను గురించి, తమ స్నేహాన్ని గురించి ఆమెకు గొప్పగా చెప్పబోతాడు. ఇంటికి రమ్మని తనను బలవంతం చేస్తాడేమో! తనను వివాహానికి ఆహ్వానించలేక పోయినందుకు చాల ఫీలవ్వబోతాడు. 'ఛ! ఛ! దాందేముంది. పర్వాలేదులే!' అనేయ్యాలి. ఆలోచిస్తూనే అతనివైపు గబగబా నడుస్తున్నాను. అప్పటికే వాళ్ళు పార్కు ప్రక్కగా ఉన్న కారువద్దకు చేరుకుంటూంటే, ఇక లాభంలేదని గట్టిగా 'గోపీ' అంటూ కేకేసి. చప్పున చరుస్తూ ఒక్క పరుగులో అతనివద్దకు వెళ్ళాను.

గోపీ మెల్లగా తల ప్రక్కకు త్రిప్పి నావైపు చూశాడు. నన్ను ఆ పాదమస్తకం ఓసారి తిలకించి, ప్రయత్నపూర్వకంగా చిరునవ్వు నవ్వుతూ 'ఓ! మీరా?' అన్నాడు మెల్లగా.

అతని ప్రక్కనున్న అమ్మాయి 'ఙ్యా'



లో జంతువును చూసినట్లుగా నావైపు వింతగా చూస్తోంది.

నా కాళ్ళక్రింద భూమి కదిలినట్లనిపించింది. చేతిలో ఉన్న ఫైలు చప్పుడు లేకుండా జారిపోతుంటే గట్టిగా పట్టుకున్నాను.

'మీరిప్పుడేం చేస్తున్నారు?' కారు డోర్ తీస్తూ ముభావంగా నావైపు చూచి అడిగాడు.

అతినిలోని ఐశ్వర్యపుటహం 'లావా'లా పొంగి నన్ను నిలువునా ముంచేస్తున్నట్లనిపించింది.

నాకేమీ చెప్పాలనిపించలేదు. చటుక్కున వెనక్కు తిరిగి వడుస్తూనే ఏదో చెప్పాను. గోపి కారు దుమ్ములేపుకుంటూ నా ముందు నుంచి దూసుకుపోయి కొంతదూరంలో ఆగింది. కారులోంచి గోపీ క్రిందకుదిగి, ప్రక్కనే ఇంకో కారులో ఉన్న వ్యక్తితో నవ్వుతూ ఏదో మాటాడుతున్నాడు.

'రేపు మా డిన్నరుకు మీరు తప్పక రావాలి. లేకుంటే నాకు చాలా బాధగా ఉంటుంది.' ఈ మాటలు మాత్రం కొద్ది కొద్దిగా వినిపించాయి — అది గోపీ కంఠం — కారు కదిలిపోయింది.

అంతా చూచి చిన్నగా నవ్వుకున్నాను. ఒకప్పుడు లోకమంటే ఏమిటో గోపీకి తెలీదనుకున్నాడు తను — కాని నిజంగా తనకే తెలిదేమో! తను కలలు కన్న గోపీ ఇతనేనా? మనస్సు మూగగా ఏడిచింది.

ఆ తర్వాత కొన్ని రోజులకు తెలిసింది. గోపీ ఇక్కడే గవర్నమెంటు హాస్పిటల్‌లో అసిస్టెంటు సర్జన్‌గా పనిచేస్తున్నాడట. అతని ప్రక్కనున్నామె అతని భార్యేనట. తల్లి దండ్రులనుకాదని ప్రేమించిన అమ్మాయినే పెళ్లి చేసుకున్నాడట — ఆరోజు గోపీ డిన్నరుకు బలవంతం చేస్తుండినది వాళ్ళ హాస్పిటల్ చీఫ్‌సర్జన్ గారినట —

గోపీని తలచుకుంటే జాలేస్తుంది — పాపం — ఒకప్పుడు తనకోసం ఏడ్చాడు — కాని ఇప్పుడు......?

'నా గోపీని చల్లగా చూడు భగవాన్!' మనస్సులోనే దేవుణ్ణి ప్రార్థించాను. అంత కన్న అతనికి నేనేం చెయ్యగలను? — ●

# ఏది చక్కదనం?



బులుసు వేంకటరమణయ్య — ధర్మపథం

అవయవాలన్నీ పొందికగా కుదిరి రూపం మనస్సును ఆకర్షించి నట్లయితే అది చక్కగా ఉన్నట్లు అనుకుంటాం. కళ్ళకు బాగా కనబడి హృదయాన్ని ఆకర్షించేదే చక్కదనమని అందరూ ఒక నిర్ణయానికి వస్తారు.

కాని, నిజమైన చక్కదనం ఏదని బాగా ఆలోచిస్తే ఇలా అనుకోవడం సరి కాదని తోస్తుంది.

ఒకమనిషి చక్కని రూపంకలిగి, మంచి దుస్తులు వేసుకుని ఎంతో ఆర్భాటంగా కనబడవచ్చు. ఆవ్యక్తితో సంభాషిస్తే ఆమనిషి చదువుకున్నవ్యక్తి కాకపోవడంవల్ల నిర్గంధ కుసుమమని తెలియగా — ఆ వ్యక్తిపై ఉండే అభిప్రాయం మారిపోతుంది. గౌరవం తగ్గిపోతుంది.

వికారపురూపు కలవారిని చూస్తే అసహ్యభావం కలిగినా, ఆటివారు బాగా చదువుకున్నవారని తెలిసిన తర్వాత వారిపై గౌరవం ఏర్పడుతుంది.

కోకిల చూడటానికి అందంగా ఉండే పక్షికాదు. కాని దానికంఠ మాధుర్యాన్ని బట్టి దానికి గౌరవం వచ్చింది. అందరూ దాన్ని మెచ్చుకుంటారు.

ఈ విధంగానే స్త్రీలకు శరీర సౌందర్యం ప్రధానం కాదు. ఎంత అందంగా ఉన్నా పతివ్రతకాని యువతిని అందరూ నిందిస్తారు. అందవికారంగా ఉన్నా ఉత్తమురాలై పాతివ్రత్యం పాటిస్తున్న మహిళను మిక్కిలి గౌరవంతో చూస్తారు.

ఈ విధంగానే అరణ్యాలలో వుండి తపస్సు చేసుకుంటూవున్న మహాశక్తి సంపన్నులైన మునులకు ఇతరులను శపించే సామర్థ్యంఉన్నా కోపంతో ఉద్రిక్తులై శపించడం తగదు. శపించడంవల్ల తపోబలం క్షీణించడమే కాకుండా అపఖ్యాతి కూడా కలుగుతుంది. వారికిఉండే చక్కదనం ఒక్క శాంతమే. వారు గడ్డాలూ మీసాలూ పెంచుకుని ప్రిరని జడలతో ఉపవాసాదులవల్ల కృశించిన దేహంతో వికృతంగా కానవచ్చినా, వారియందున్న క్షమాగుణంవల నే అందర్నీ ఆకర్షిస్తారు.

ఈ కారణంవల్లనే ఈ శ్లోకం ఏర్పడింది.

'కోకిలానాం స్వరోరూపం
పాతివ్రత్యంతు యోషితామ్
విద్యారూపం విరూపాణాం
క్షమారూపం తపస్వినామ్'

కోయిలలకు వాటిస్వరమే చక్కదనము! స్త్రీలకు పాతివ్రత్యమే అందాన్ని చేకూరుస్తుంది. వికారరూపం కలవారికి వారి విద్యయే చక్కదనాన్ని కలిగిస్తుంది తపశ్శాలులగు మహామునులకు శాంతగుణమే శోభను కలిగిస్తుంది — అని దీని అభిప్రాయం.

ఈ అభిప్రాయాన్ని ఎవ్వరూ కాదనలేరు. ●